


# ఈకాలం

THE HONEST TELUGU DAILY




గురువారం 19-03-2026 | పేజీలు : 4 | వెల రు : 2/- | సంపుటి : 1 సంచిక :140 | ప్రచురణ: తెలంగాణ | ఎడిటర్ : దేవేందర్ నూకల

# పరాభవనామ ఉగాది



కాలం ఒక ప్రవాహం! కాలం దైవ స్వరూపం. నిరంతరంగా సాగుతూనే ఉంది. ఈ ప్రకృతి ఎప్పుడు మొదలయ్యిందో తెలియదు కానీ..మానవుడు తనకు ఊహ తెలిసి, జ్ఞానం సముపార్జించాక సూర్యచంద్రుల గతులను బట్టి..కాల నిర్ణయం చేశాడిన చెబుతారు. పురాణాల ప్రకారం కాలం అనంతం. కాలానికి తగ్గట్టుగా కర్మలు నెరవేర్చడంతోనే మనిషి 'జ్ఞాన ప్రయాణం' మొదలైంది. అదే ఈ యుగానికి.. 'ఆది' అయింది. కాల మహిమను గుర్తు చేసుకుంటూ తెలుగు వారు చేసుకునే మొదటి పండుగే ఉగాది! చైత్రమాసం...వసంత రుతువు కూడా కాలానికి మార్పుగా గుర్తించాలి. ఉగాది నుంచే బ్రహ్మదేవుడు సృష్టి ఆరంభించాడని, యుగాది కాస్తా ఉగాది అయ్యిందన్న ప్రచారం కూడా ఉంది. కాలాన్ని ఆపడం, దానికి ఎదురెళ్లడం ఎవరి తరమూ కాదు. అయితే, మనిషి తన అవసరాలకు అనుకూలంగా కాలాన్ని విభజించుకున్నాడు. అలా కాలాన్ని పరిశీలించుకుంటూ దానికి తగ్గట్లు నడుచుకుంటూ తన బుద్ధికి పదును పెట్టుకున్నాడు. అలా ఉగాది పండుగను తొలి అడుగుగా గుర్తించాడు. చైత్రశుద్ధ పాడ్యమి సూర్యోదయ సమయంలో బ్రహ్మ ఈ జగత్తును సంపూర్ణంగా సృష్టించాడు. అని సమాధానం చెప్పాడు. ఇది ఇలా ఉంచితే మన దేశంలో పుష్య-మాఘ మాసాలు పంటలు పండి ప్రకృతి రసభరితంగా ఉండేకాలం. ప్రజలు తమ శ్రమ ఫలితాన్ని కట్టెదుట చూస్తూ పొంగి పోతారు.ఇదే మొదట్లో మన సంవత్సరాది. దీనిని సూచించే దినం మకర సంక్రమణం.ఇది మార్గశిర- పుష్య-మాఘమాసాల మధ్యన వచ్చేది విషువత్కాలం. విషువత్కాలమంటే పగలూ రాత్రీ సరిసమానంగా ఉండే కాలం. సమరాంత్రిందివే కాలే విషువత్ అన్నాడు అమరసింహుడు. ఈ విషువత్తులు రెండు.మకర సంక్రాంత్రి అలాంటి విషువత్తు లలో ఒకటి.

# దేవెగౌడపై ఖర్గే వ్యాఖ్యలు.. మోదీ నవ్వులు



రాజ్యసభలో ఆసక్తికర సన్నివేశం చోటుచేసుకుంది. అనేక అంశాలపై అధికార, విపక్ష నేతల మధ్య వాడీవేడీ చర్చ జరిగే సభలో నేడు ఆహ్లాదకర వాతావరణం కనిపించింది. జేడీఎస్ అధినేత దేవెగౌడ సహా పలువురి సభ్యుల పదవీకాలం ముగియనుంది. ఈ సందర్భంగా కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే వీడ్కోలు ప్రసంగం చేశారు. ఈ క్రమంలో మాజీ ప్రధాని దేవెగౌడను ఉద్దేశిస్తూ.. 'ప్రేమ, పెళ్లి' పదాలను ఉపయోగించడంతో సభలో నవ్వులు విరిశాయి. ఖర్గే మాటలతో ప్రధాని మోదీ కూడా నవ్వులు చిందించారు."దేవెగౌడతో 54ఏళ్లుగా పరిచయం. వారితో కలిసి పనిచేశాను. కానీ, ఏం జరిగిందో తెలియదు కానీ, మాతో కలిసి పనిచేసి.. చివరకు కేంద్రంలోని అధికార పార్టీతో చేతులు కలిపారు" అని ఖర్గే పేర్కొన్నారు. ఈ క్రమంలో తమతో 'డేటింగ్' చేసి వారిని 'పెళ్లి' చేసుకున్నారనే పదాలు వాడడంతో సభలు నవ్వులు విరిశాయి.1996 లోక్‌సభ ఎన్నికల తర్వాత యునైటెడ్ ఫ్రంట్ ఏర్పడగా.. దేవెగౌడ కొంతకాలం ప్రధానమంత్రిగా పనిచేశారు. ఆ కూటమికి కాంగ్రెస్ బయటనుంచి మద్దతు ఇచ్చింది. 2018 కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల్లో సమయంలోనూ జేడీఎస్, కాంగ్రెస్‌లు కలిసి పోటీచేశాయి. ఆ తర్వాత ఎన్డీయేతో పొత్తుపెట్టుకున్న జేడీఎస్.. ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వంలో కొనసాగుతోంది. ఈ పరిణామాలను ప్రస్తావిస్తూ ఖర్గే వ్యాఖ్యలు చేశారు.

రాజకీయాల్లో పూర్తి విరామం ఉండదు..

ఏప్రిల్, జులై మధ్యకాలంలో 59 మంది రాజ్యసభ సభ్యుల పదవీకాలం ముగియనుంది. ఈ సందర్భంగా ప్రధాని మోదీ సభలో ప్రసంగిస్తూ.. వారి సేవలను కొనియాడారు. పార్లమెంట్‌ను ఓపెన్ యూనివర్సిటీగా అభివర్ణించిన మోదీ.. రాజకీయాల్లో పూర్తి విరామం అనేది ఉండదన్నారు. సభలో లేనప్పటికీ సామాజిక జీవితంలో చురుకుగా వ్యవహరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా హెచ్‌డీ దేవెగౌడ, మల్లికార్జున ఖర్గే, ఎన్సీపీ అధినేత శరద్ పవార్ సేవలను ప్రత్యేకంగా ప్రస్తావించారు.

# ఉగాది పచ్చడి వైశిష్ట్యం

## కాలంలో మార్పులను తట్టుకునే ఔషధం

తెలుగువారి కొత్త సంవత్సరం ప్రారంభం కానుంది. తెలుగు పంచాంగం ప్రకారం చైత్రమాసం శుద్ధ పాడ్యమి రోజున ఉగాది పండుగతో కొత్త సంవత్సరం ఆరంభం కానుంది. ఈ ఏడాది ఉగాది పండుగ మార్చి 19న వచ్చింది. ఉగాది పండుగ రోజు అందరూ కచ్చితంగా ఉగాది పచ్చడి తినాలని పండితులు చెబుతుంటారు. అసలు ఆ రోజు ఉగాది పచ్చడి ఎందుకు తినాలి. ఎన్ని రోజులు వసంత గమన శుభవేళ.. పచ్చగా కళకళలాడే ప్రకృతి పరంగా.. రేవతి నక్షత్ర ప్రవేశంతో.. చైత్ర శుద్ధ పాడ్యమి గురువారం రోజున ఉగాది పండుగ .. శ్రీ పరాభవ నామ సంవత్సర కాలగమనం ఆరంభమవుతుంది.



## అనుకున్న సమయానికి

# పోలవరం పూర్తి

పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణాన్ని అనుకున సమయానికి పూర్తి చేస్తామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రకటించారు. గత ప్రభుత్వం వల్ల ఆలస్యం జరిగిందని అన్నారు. సకాలంలో పూర్తి చేసి గోదావరి జలాలను అందుబాటులోకి తెస్తామని అన్నారు. ఈ సందర్భంగా ముంపు గ్రామాల నిర్వాసితులతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు బుధవారం సమావేశం నిర్వహించారు.

- గత పాలకలు తీరుతో ప్రాజెక్టులో జాప్యం
- నిర్వాసితులతో సిఎం చంద్రబాబు సమావేశం
- నిర్వాసితులకు రూ.226 కోట్ల చెక్కు అందచేత

2లో..



- నిబంధనల మేరకే స్టేషన్ బెయిల్
- 2029లోనే తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలు
- ఢిల్లీలో సిఎం రేవంత్ రెడ్డి

# దివ్యాంగుల సంక్షేమానికి ప్రభుత్వం ప్రాధాన్యం

**ఉచిత బస్సు సౌకర్యంతో పెరిగిన గౌరవం**
**మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు**



2లో..

రాష్ట్రంలో దివ్యాంగుల సంక్షేమం కోసం కూటమి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యమిస్తోందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు. కొత్తగా ప్రారంభించిన 'దివ్యాంగ శక్తి' పథకం ద్వారా దివ్యాంగులు ఆర్టీసీ బస్సులలో ఉచితంగా ప్రయాణిస్తూ ఎంతో లబ్దిపొందుతున్నారన్నారు. చరిత్రలో దివ్యాంగులకు ఎప్పుడు మేలు జరిగినా అది సీఎం చంద్రబాబు నాయకత్వంలోనే సాధ్యమైందని మంత్రి అచ్చెన్నాయుడు గుర్తు చేశారు. ఈ సందర్భంగా మంత్రి అచ్చెన్నాయుడు మాట్లాడుతూ.. 'దివ్యాంగులకు సమాజంలో ప్రత్యేక గౌరవం తీసుకురావడమే ప్రభుత్వ లక్ష్యం.

# మొయినాబాద్ డ్రగ్స్ కేసులో సిట్ వేశాం

మొయినాబాద్ డ్రగ్స్ కేసుపై తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి స్పందించారు. దీనిలో తమ ప్రమేయం ఏమీ లేదని ఆయన చెప్పారు. ఢిల్లీ పర్యటనలో ఉన్న ఆయన మీడియాతో మాట్లాడారు. మొయినాబాద్ డ్రగ్స్ కేసులో నిబంధనల ప్రకారమే స్టేషన్ బెయిల్ ఇచ్చారు. దీనిలో మా ప్రమేయం ఏమీ లేదు. ఈ వ్యవహారంపై దర్యాప్తునకు సిట్ వేశాం అని చెప్పారు. 2029లోనే తెలంగాణలో ఎన్నికలు జరుగుతాయని సీఎం అన్నారు. 2028లో ఎన్నికలు రావని చెప్పారు. మహిళా రిజర్వేషన్లు ముందుగా అమల్లోకి వస్తే మంచిదేనని అభిప్రాయపడ్డారు. అంతకుముందు పార్లమెంట్‌లో కాంగ్రెస్ అగ్రనేతలు రాహుల్‌గాంధీ, ప్రియాంకా గాంధీలను రేవంత్‌రెడ్డి కలిశారు. టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్‌తో కలిసి వెళ్లి వారితో సమావేశమయ్యారు. ఇటీవల రాజ్యసభకు ఎన్నికైన వేం నరేందర్‌రెడ్డిని రాహుల్, ప్రియాంకలకు రేవంత్ పరిచయం చేశారు. పార్లమెంట్‌లో వైసీపీ నేత, మాజీ మంత్రి రోజా సీఎం రేవంత్ రెడ్డి, ఎదురుపడ్డారు. ఈ సందర్భంగా వారిరువురు ఒకరినొకరు పలకరించుకున్నారు.

# వైష్ణవి హత్య కేసులో రిమాండ్‌కు హరిబాబు



# ఐదేళ్లలో జగన్ ఎందుకు వివేకా కేసు తవ్వలేదు

**ఎందుకు దోషులను పట్టుకునే ప్రయత్నం చేయలేదు**

**కడప ఎంపి సీటు కోసమే వివేకా హత్యజరిగింది**

**పిసిసి చీఫ్ వైఎస్ షర్మిల ఘాటు వ్యాఖ్యలు**



# రూ.2400 మద్దతు ధర.. రూ.500 బోనస్

- మక్కలు మార్కెట్లోకి వచ్చిన కొనుగోళ్లు ఏవీ
- ప్రభుత్వ తీరుతో రైతులకు తీవ్రనష్టం
- గన్‌పార్క్ వద్ద బిఆర్ఎస్ నేతల ఆందోళన
- వెంటనే మక్కలు కొనుగోలు చేయాలని డిమాండ్



# సంపాదకీయం

## మోదీ జైత్రయాత్రకు తిరుగులేదా?

నాలుగు రాష్ట్రాలు, ఒక కేంద్ర పాలిత ప్రాంతంలో ఎన్నికలు ప్రకటించారు. ఇప్పుడు అందరి ఆసక్తి ఎన్నికల రాష్ట్రాలలో ఘటనా ఘటనలపై ఉన్నది. పార్లమెంటులో గత రెండు రోజులుగా సభా కార్యకలాపాలు సజావుగా సాగుతున్నాయి. గత సమావేశాల్లో సస్పెండ్ అయిన 8 మంది ఎంపీలపై సస్పెన్షన్ ఎత్తివేతకు ప్రభుత్వం, స్పీకర్ అంగీకరించడం ఉభయ పక్షాల మధ్య ఒక అవగాహన ఏర్పడిందనడానికి సూచిక. అయినా పార్లమెంటులో ఎంత హంగామా సృష్టించినా, లేక ప్రభుత్వం ఎంత మొండి వైఖరితో వ్యవహరించినా పాలక, ప్రతిపక్షాలు తమ బలాబలాలు ప్రజల కోర్టులో తేల్చుకోవాల్సిందే కదా! ప్రభుత్వంపై ప్రజాగ్రహం వెల్లువెత్తనంతవరకు, అది ఎన్నికల ఫలితాల్లో వ్యక్తం కానంతవరకూ పార్లమెంటును స్తంభింపచేయడం వల్ల ప్రయోజనముండదు. తనకు వ్యతిరేకంగా ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానంపై పార్లమెంటు రెండు రోజుల పాటు చర్చించి తిరస్కరించిన తర్వాత స్పీకర్ ఓం బిర్లా తన సీటులో మళ్లీ కూర్చుని 'ఈ రెండు రోజులూ సభా సమయం వృథా అయింది..' అని వ్యాఖ్యానించారు.

తాము ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానంపై ప్రతిపక్షాలు ఓటింగ్‌కు కూడా సిద్ధపడకపోవడం ఆశ్చర్యకరం. ఓం బిర్లాను సభలో ఉన్న 233 మంది ప్రతిపక్ష సభ్యులు వ్యతిరేకిస్తున్నారనే సందేశం వెళితే ఎంత బాగుండేది? బహుశా ప్రతిపక్షాలు సంఘటితంగా లేవనే అభిప్రాయం ప్రజల్లోకి వెళుతుందని విపక్షాల వారు భావించారేమో?! అవిశ్వాస తీర్మానంపై సమాజ్‌వాది పార్టీ, తృణమూల్ కాంగ్రెస్ ఎంపీలు సంతకం పెట్టకపోవడం గమనార్హం. అయినా ప్రతిపక్ష ధర్మాన్ని పాటించి వారూ అవిశ్వాస తీర్మానానికి అనుకూలంగా మాట్లాడారు. ఓం బిర్లాపై పెట్టిన అవిశ్వాసంపై చర్చ జరగాల్సి ఉండగా పశ్చిమాసియాపై చర్చించాలని పట్టుబట్టి సభను స్తంభింపచేయడం కూడా కాంగ్రెస్ తమ తీర్మానం విషయంలో సీరియస్‌గా లేదని, అందుకు కారణాలున్నాయని అర్థమవుతోంది. అయినా వారి వ్యతిరేకత మోదీపైనే కానీ బిర్లాపై కాదు కదా!

నిజానికి పార్లమెంటును వేదికగా ఉపయోగించుకుని ప్రతిపక్షాలు తాము చెప్పదలుచుకున్న విషయాన్ని అద్భుతంగా వివరించి ప్రజల దృష్టిని ఆకర్షించేందుకు అవకాశాలున్నాయి. గతంలో హీరేన్ ముఖర్జీ, ఇంద్రజిత్ గుప్తా, పీలూమోడీ, అటల్ బిహారీ వాజపేయి, జార్జి ఫెర్నాండెజ్, సుష్మా స్వరాజ్, అరుణ్ జైట్లీ, వెంకయ్యనాయుడు తదితరులు ప్రతిపక్షంలో ఉండగా చేసిన అద్భుత ప్రసంగాలే వారిని జాతీయ స్థాయి నాయకులుగా నిలిపాయి. వారితో పోలిస్తే రాహుల్‌గాంధీ ఇంకా పార్లమెంట్‌లో గొప్ప వక్తగా రాణించలేదనే చెప్పాలి. కాంగ్రెస్‌లో మంచి వక్తలు లేరని చెప్పలేము కానీ రాహుల్‌గాంధీ సభా ప్రతిపక్ష నాయకుడు అయినందున రాజకీయాలన్నీ ఆయన చుట్టూనే తిరుగుతాయి. సభలో మాట్లాడి లేచి నిలబడిన రెండు క్షణాలకే నర్వాణే అనో, ఎప్‌స్టీన్ అనో మొదలు పెట్టి కల్లోలం సృష్టించడం తన శైలిగా ఆయన నిరూపించుకుంటున్నారు. అదే అంశాన్ని ఒక ఉధృత ప్రసంగ ప్రవాహంలో భాగంగా చెప్పి సభ్యుల దృష్టినే కాదు, దేశాన్ని మెప్పించగల అవకాశాన్ని ఆయన కోల్పోతున్నారేమో అనిపిస్తోంది. అదే ప్రియాంకాగాంధీ వాద్రా ఇప్పటి వరకూ మూడో, నాలుగో ప్రసంగాలే చేసినా అవి బహుళ చర్చనీయాంశాలయ్యాయి. 'నెహ్రూపై అన్ని విమర్శల్నీ ఒకేసారి చేయండి.. వాటిపై చర్చిద్దాం' అని ఆమె సవాలు విసిరిన తర్వాత పార్లమెంట్‌లో నెహ్రూపై అధికార పార్టీ విమర్శలు సద్దుమణిగాయి. ఓం బిర్లాపై పెట్టిన అవిశ్వాసంపై జరిగిన చర్చలో తృణమూల్ ఎంపీ, 33 ఏళ్ల సినీనటి సాయోనీ ఘోష్ అంత చక్కగా మాట్లాడి, బీజేపీ వైఖరిని ఎండగట్టగలరని ఎవరూ ఊహించలేదు.

భారతీయ జనతా పార్టీ, ముఖ్యంగా ప్రధానమంత్రి నరేంద్రమోదీ అదృష్టమేమంటే, ప్రతిపక్షాలు అటు ఎన్నికల రంగంలో దీటుగా నిలబడలేక పోవడంతో పాటు ఇటు పార్లమెంట్ వేదికను సరిగా ఉపయోగించుకోకపోవడమే. మోదీపై ధ్వజమెత్తేం దుకు ఎన్నో అంశాలు కనపడ్డా, కాంగ్రెస్ విమర్శనాస్త్రాలు జనాన్ని అంతగా చేరుకోవడంలేదు. విచిత్రమేమంటే, భారతీయ జనతా పార్టీ అంత బలంగా లేని రాష్ట్రాల్లో కూడా మోదీ అత్యంత బలవంతుడని వాదించే మేధావులు కనపడుతున్నారు. ఉదాహరణకు కర్ణాటక, తమిళనాడు, కేరళ, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో బీజేపీ అంత బలంగా లేదు. అయినా ఈ ప్రాంతాలకు చెందిన ఇద్దరు వ్యక్తులు పదినిమిషాలు మాట్లాడుకుంటే చాలు ఆ మాటా మంతీలో మోదీ పేరు పదే పదే ప్రస్తావనకు వస్తోంది. మోదీ బలాన్ని ఆయన కంటే ఎక్కువగా ఊహించేవారు పెరిగిపోతున్నారు. 'నన్ను విమర్శించినా నేరమే, విస్మరించినా నేరమే' అని గతంలో జర్మనీకి చెందిన ఒక నాయకుడు అన్నారట! ఈ పరిస్థితే జమిలి ఎన్నికలవైపు మోదీ దృష్టి మళ్లించేందుకు కారణమవుతోంది.

దక్షిణాది రాష్ట్రాల విషయానికి వస్తే కర్ణాటకలో 2023లో ఓడిపోయిన తర్వాత బీజేపీ ఇప్పటి వరకూ కోలుకోలేదు. అంతర్గత కుమ్ములాటలతో పార్టీ సతమతమవుతోంది. రాజకీయాల్లో యడ్యూరప్ప 50 ఏళ్లు పూర్తి చేసుకున్నారు. అయినా రాజకీయాల నుంచి వైదొలిగేందుకు సిద్ధంగా లేనని ఆయన స్పష్టం చేస్తున్నారు. మోదీ అనంతరం ఎవరు అధినేత అవుతారో జాతీయ స్థాయిలో అయోమయం నెలకొన్నట్లే కర్ణాటకలో యడ్యూరప్ప అనంతరం ఎవరు నాయకత్వం వహిస్తారో చెప్పలేని పరిస్థితి ఉన్నది. వచ్చే ఎన్నికల నాటికి కర్ణాటకలో బీజేపీ బలోపేతం అవుతుందా లేదా అన్నది ఆ పార్టీ నేతలే చెప్పలేరు. తెలంగాణలో బీజేపీ మూడో స్థానం నుంచి పైకి ఎదగడానికి నానా కష్టాలు పడుతోందని అందరికీ తెలుసు. అసెంబ్లీ ఎన్నికలకు వెళుతున్న కేరళలో బీజేపీ ఎంతశాతం ఓట్లు పెంచుకుంటుందో, కనీసం పది సీట్లు అయినా సాధిస్తుందో లేదో చెప్పడం సులభం కాదు. ఇక తమిళనాడులో బీజేపీ ఎంత అయోమయంలో ఉన్నదో ఆ పార్టీ విన్యాసాలే చెబుతున్నాయి. అన్నాడీఎంకేను విడగొట్టినా, అన్నామలైని ప్రోత్సహించినా బీజేపీ పుంజుకోలేదు. చివరకు మళ్లీ అన్నాడీఎంకేతో పొత్తు కుదుర్చుకుని ఆ పార్టీ ఇచ్చే సీట్లపై ఆధారపడడం, చివరకు కొత్తగా రాజకీయాల్లోకి వచ్చిన సినీనటుడు విజయ్‌ను ఉపముఖ్యమంత్రి చేస్తామని ప్రలోభపెట్టడం వంటి విన్యాసాలు బీజేపీ చేయక తప్పడం లేదు. ఉత్తరాది రాష్ట్రాలలో ఎంత విస్తరించినా దక్షిణాది ప్రజలు బీజేపీని ఇంకా అక్కున చేర్చుకోలేదు. అక్కున చేర్చుకుని, శాలువాలు కప్పుతోంది నేతలే కానీ ప్రజలు కాదు!

బీజేపీ జాతీయ స్థాయిలో అనుసరిస్తున్న వ్యూహం స్థూలంగా హిందూ ఓట్లను సంఘటితం చేయడం, జాతీయవాదం పేరుతో రాజకీయాలు సాగించడం, మోదీని బలమైన నాయకుడుగా చిత్రించడం. అసెంబ్లీ ఎన్నికలు జరుగుతున్న పశ్చిమ బెంగాల్, అస్సాం, తమిళనాడు, కేరళ, పుదుచ్చేరిలో హిందూత్వ రాజకీయాలు ఉత్తరాదిలోనూ, పశ్చిమ భారతంలోనూ ఉన్నంత బలంగా లేవు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో నెలకొన్న పరిస్థితే ఈ రాష్ట్రాల్లోనూ ఉన్నది. జాతీయవాదం కంటే భిన్నంగా ఉప జాతీయవాదం ఈ రాష్ట్రాల్లో చాపకింద నీరులాగా ఉన్నదని చెప్పవచ్చు. అందువల్ల భారతీయ జనతా పార్టీ తరహా రాజకీయాలు ఈ రాష్ట్రాల్లో సఫలీకృతమయ్యేలా చేసుకోవడమే ఆ పార్టీకి, మోదీకి అగ్ని పరీక్ష. కాంగ్రెస్‌తో పోరాడినంత సులభంగా కాంగ్రెసేతర పార్టీలు, ప్రాంతీయ శక్తులతో తలపడడం సులభం కాదని బీజేపీకి తెలియనిది కాదు. అంతేకాదు, బీజేపీ గెలిచిన రాష్ట్రాల్లో ఏ అనామకుడిని ముఖ్యమంత్రిగా నిర్ణయించినా ఆ పార్టీ నేతలు, ప్రజలు భరించారు. ఆ పరిస్థితి ఇప్పుడు ఎన్నికలు జరుగుతున్న రాష్ట్రాల్లో లేదు. బీజేపీ అధ్యక్షుడుగా ఆద్వాణీ ఉన్నప్పుడు మోదీతో సహా ప్రతి రాష్ట్రంలోనూ బలమైన నాయకత్వాలను సృష్టించారు. మోదీకి ఇప్పుడు జాతీయ స్థాయిలోనూ, ప్రాంతీయ స్థాయిలోనూ పక్కన నిలబడి జనం హర్షధ్వానాలు అందుకునే నేతలు ఎవరూ లేరు. అదే ఆయన బలం, బలహీనత కూడా.

దక్షిణాది రాష్ట్రాల్లో ఓట్ల శాతం ఎంతో కొంత పెంచుకోవడం, మిత్రపక్షాలను నిలుపుకోవడం కంటే బీజేపీ చేయగలిగింది లేదు. పశ్చిమ బెంగాల్‌లో బీజేపీని గెలిపించుకోవడం మోదీకి ఒక సవాలే. మోదీ, అమిత్ షాలు ఈసారి మమతా బెనర్జీని ఓడించేందుకు సకల విధాల ప్రయత్నిస్తున్నారు. కేవలం హిందూత్వ రాజకీయాల వల్ల బెంగాల్‌లో విజయం సాధించలేమని వారికి తెలియనిది కాదు. ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ పేరుతో 60 లక్షల మందికి పైగా ఓటర్లను ఏరిపారేయడం, గవర్నర్‌ను మార్చి అజిత్ దోవల్ సన్నిహితుడైన ఐపీఎస్ అధికారి ఆర్‌ఎన్ రవిని బెంగాల్‌కు బదిలీ చేయడం, అధికారులను మార్చడం, ఈడీ దాడులు జరిపించడంతో పాటు హిందూ ఓట్లను సంఘటితం చేసేందుకు చేయాల్సిన ప్రయత్నాలన్నీ కేంద్రం చేస్తోంది. ఎన్నికలను ప్రకటించేందుకు ఒక రోజు ముందు కోల్‌కతా పరేడ్ గ్రౌండ్‌లో జరిగిన సభలో మోదీ మాట్లాడుతూ హిందువులు బెంగాల్‌లో మైనారిటీలు అవుతారని ఆందోళన వ్యక్తం చేశారు. బెంగాల్‌లో క్రమంగా బీజేపీ బలం పెరుగుతోంది. కాని

# దివ్యాంగులకు ఉచిత బస్సు ప్రయాణం

మొదటిపేజీ తరువాయి

తీవ్ర ఆరోగ్య ఇబ్బందుల్లో ఉండే దివ్యాంగులకు రూ.10 వేలు, మంచానికి పరిమితమైన వారికి రూ.15 వేలు ఇస్తున్నామని తెలిపారు. ప్రతి ఏడాది పింఛన్ల కోసం రూ.33 వేల కోట్లు ఖర్చుచేస్తున్నామని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. తమ ప్రభుత్వంలో ఇప్పుడు ఏపీఎస్‌ఆర్టీసీ బస్సుల్లో దివ్యాంగులకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తున్నామని సీఎం చంద్రబాబు తెలిపారు. ఎలాంటి ఛార్జీలు లేకుండా ఐదు రకాల బస్సుల్లో దివ్యాంగులు ఉచితంగా ప్రయాణించవచ్చని అన్నారు. ఈ సౌకర్యం ద్వారా నెలకు ఒక్కొక్కరికీ రూ.2 వేల దాకా దివ్యాంగులకు ఆదా అయ్యే అవకాశం ఉందని వెల్లడించారు. మొదటి నుంచి దివ్యాంగుల సంక్షేమానికి తమ ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. భవిష్యత్తులోనూ దివ్యాంగులను ఆదుకునేలా మరిన్ని కార్యక్రమాలు అమలు చేస్తామని చెప్పుకొచ్చారు. దివ్యాంగ శక్తి పథకంతో ఈ ఉగాది మరింత ఆనందంగా చేసుకోవాలన్నారు. ఈ సందర్భంగా ప్రజలకు ఉగాది శుభాకాంక్షలు తెలిపారు. కూటమి ప్రభుత్వం అమలు చేసే ఏ పథకం, ఏ కార్యక్రమమైనా నిరుపేదల సంక్షేమం కోసమేనని చెప్పుకొచ్చారు. దివ్యాంగులకు అండగా నిలబడాలనే లక్ష్యంతో కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని తెలిపారు. మహిళల స్త్రీ శక్తి పథకం ద్వారా ఇప్పటి వరకూ 52 కోట్ల ప్రయాణాలు జరిగాయని ప్రస్తావించారు. దివ్యాంగ సమస్యలపై ఎప్పుడూ పోరాటాలు చేసే మందకృష్ణ మాదిగ, గోనుగుంట్ల కోటేశ్వరావులను తాను ప్రత్యేకంగా అభినందిస్తున్నానని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

# అనుకున్న సమయానికి పోలవరం పూర్తి

మొదటిపేజీ తరువాయి

పునరావాస పరిహార ప్యాకేజీ మూడో విడతలో భాగంగా నిర్వాసితులకు రూ.226 కోట్ల చెక్కును



సీఎం అందించారు. అనంతరం సీఎం మాట్లాడుతూ.. పోలవరం ప్రాజెక్ట్ రాష్ట్రానికి జీవనాడి అని, నదుల అనుసంధానం ద్వారా రాష్ట్రవ్యాప్తంగా ప్రయోజనాలు చేకూరుతాయని తెలిపారు. గత పాలకులు నిర్వాసితులను పట్టించుకోకుండా, వరదల్లో ప్రజలు మునిగిపోతున్నా నిర్లక్ష్యంగా వదిలేశారని సీఎం విమర్శించారు. ప్రాజెక్టు కోసం తమ ఇళ్లు, భూములను త్యాగం చేశారని సీఎం తెలిపారు. ఉగాది పండుగ సందర్భంగా రూ.226.6 కోట్లను నిర్వాసితుల ఖాతాల్లో జమ చేస్తున్నట్లు ప్రకటించారు. గతంలో సంక్రాంతి సందర్భంగా మొదటి విడతగా రూ.800 కోట్లు, దీపావళి సమయంలో రెండో విడతగా రూ.916 కోట్లు చెల్లించినట్లు గుర్తుచేశారు. 21 నెలల్లో 26,149 మంది నిర్వాసితులకు మొత్తం రూ.1,943.53 కోట్లు చెల్లించామని వివరించారు. మూడోసారి గోదావరి పుష్కరాల నిర్వహణకు ముందే ప్రాజెక్ట్‌ను పూర్తి చేసి జాతికి అంకితం చేస్తామని హామీ ఇచ్చారు. ప్రాజెక్ట్ పూర్తికి మరో రూ.5 వేల కోట్లు అవసరమని, ఒక వంతెన కూడా నిర్మిస్తామని ముఖ్యమంత్రి తెలిపారు. నిర్వాసితుల త్యాగానికి ప్రతిఫలం పోలవరం ప్రాజెక్ట్ అని సీఎం పేర్కొన్నారు. నిర్వాసితులకు పారదర్శకంగా చెల్లింపులు జరుపుతున్నామని చెప్పారు. దళారులను నమ్మవద్దని సూచించారు. ప్రాజెక్ట్ ప్రారంభానికంటే ముందే నిర్వాసితులందరికీ న్యాయం చేస్తామని సీఎం హామీ ఇచ్చారు. పోలవరం నిర్వాసితుల పట్ల కూటమి ప్రభుత్వానికి కమిట్‌మెంట్ ఉందని.. నిర్వాసిత యువతకు స్కిల్ డెవలప్‌మెంట్ కూడా చేస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటించారు. ప్రాజెక్ట్ రెండు దశలుగా నిర్మాణం జరుగుతోందన్నారు సీఎం. తొలి దశలో 38,068 మంది నిర్వాసితులు ఉన్నారని తెలిపారు. ప్రతి నిర్వాసితుడికి ఇంటి నిర్మాణానికి రూ.3.5 లక్షలు ఇస్తున్నామని, ఇంటి జాగా కోసం రూ.2 లక్షలకు పెంచినట్లు వివరించారు. కేంద్ర ప్రాజెక్ట్ అయినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం నిబద్ధతతో పనులు చేపడుతోందని తెలిపారు. గత పాలకుల నిర్లక్ష్యం కారణంగా డయాఫ్రం వాల్ దెబ్బతిన్నట్లు ముఖ్యమంత్రి తెలిపారు. గత పాలకుల నిర్లక్ష్యంతో రూ.440 కోట్ల వ్యయంతో కట్టిన డయాఫ్రం వాల్ కొట్టుకుపోయిందని.. ఇప్పుడు మళ్లీ రూ.వెయ్యి కోట్లతో నిర్మాణం చేపట్టామన్నారు. 6 -7 ఏళ్ల పాటు ప్రాజెక్ట్ ఆలస్యమై పోయిందని.. ప్రాజెక్టు ఏమైనా పర్వాలేదనే అహంకార ధోరణితో గత పాలకులు వ్యవహరించారని మండిపడ్డారు. వారం రోజుల్లో డయాఫ్రం వాల్ పూర్తవుతుందని, ప్రాజెక్ట్ పనులు ముమ్మరంగా జరుగుతున్నాయని పేర్కొన్నారు. ఈ సమావేశానికి జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు, సీఎస్ సాయి ప్రసాద్‌తో పాటు ఇతర ఉన్నతాధికారులు హాజరయ్యారు.

## దివ్యాంగుల సంక్షేమానికి ప్రభుత్వం ప్రాధాన్యం

మొదటిపేజీ తరువాయి

ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ ప్రకారం.. ఆగస్టు 15న ప్రారంభించిన 'స్త్రీ శక్తి' పథకం అద్భుత విజయాన్ని అందుకుంది. అదే బాటలో ఇప్పుడు 'దివ్యాంగ శక్తి' సూపర్ హిట్ అవుతుంది. ఇప్పటివరకు దాదాపు 150 కోట్ల మంది మహిళలు ఆర్టీసీ బస్సులలో ఉచితంగా ప్రయాణించారంటే ఈ పథకం ఎంతటి ఘన విజయం సాధించిందో అర్థం చేసుకోవచ్చు. రాష్ట్రంలో మొత్తం 12.70 లక్షల మంది దివ్యాంగులు ఉండగా.. ప్రస్తుతం 2 లక్షల మంది మాత్రమే పాస్‌లు కలిగి ఉన్నారు. శ్రీకాకుళం జిల్లాలో సుమారు 42 వేల మంది దివ్యాంగులు ఉన్నారు. వారందరికీ పాస్‌లు అందేలా చర్యలు తీసుకుంటాం. ఇందుకోసం బస్ స్టేషన్లలో ప్రత్యేక డ్రైవ్ లు నిర్వహించి, వంద శాంతం మందికి పాస్‌లు అందజేసేలా ప్రక్రియను సరళీకరణ చేస్తాం' అని అన్నారు.

## వైష్ణవి హత్య కేసులో రిమాండ్‌కు హరిబాబు

మొదటిపేజీ తరువాయి

జగిత్యాల జిల్లాలో సంచలనం సృష్టించిన యూట్యూబర్ వైష్ణవి హత్య కేసులో తాజా పరిణామాలు దిగ్భ్రాంతిని కలిగిస్తున్నాయి. సామాజిక మాధ్యమాల్లో చురుగ్గా ఉంటూ అందరినీ అలరించిన ఓ యువతి, అదనపు కట్నం వేధింపులకు బలి కావడం అత్యంత విచారకరం. ఈ కేసులో పోలీసులు వేగంగా స్పందించి నిందితుడిని పట్టుకున్నారు. నిందితుడు హరిబాబు, వైష్ణవిని అదనపు కట్నం కోసమే హత్య చేసినట్లు పోలీసుల విచారణలో అంగీకరించాడు. నిందితుడిని అరెస్ట్ చేసిన పోలీసులు, కోర్టులో హాజరుపరిచి రిమాండ్‌కు తరలించారు. ఈ హత్య కేవలం హరిబాబు ఒక్కడే చేశాడా..? లేదా కుటుంబ సభ్యుల ప్రోద్బలం ఏమైనా ఉందా? అనే కోణంలో పోలీసులు సమగ్రంగా విచారిస్తున్నారు. ఘటనా స్థలంలో లభించిన క్లూస్, ఫోరెన్సిక్ ఆధారాలు ఈ కేసులో నిందితుడికి శిక్ష పడటంలో కీలక పాత్ర పోషించనున్నాయి. వరకట్న వేధింపులు లాంటి కేసుల్లో నిందితులకు కఠినమైన శిక్ష పడితేనే, భవిష్యత్తులో ఇటువంటి అకృత్యాలను అరికట్టే అవకాశం ఉంటుందని పలువురు చెబుతున్నారు.

# రూ.2400 మద్దతు ధర.. రూ.500 బోనస్

మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్,: రాష్ట్రంలో మొక్కజొన్న రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని నిలదీస్తూ, రైతులకు అండగా బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు గన్‌పార్క్ నుంచి అసెంబ్లీ వరకు నిరసన ప్రదర్శన నిర్వహించారు. గన్‌పార్క్ వద్ద బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కేటీఆర్, హరీశ్ రావు, ఎమ్మెల్సీ శ్రవణ్, ఎమ్మెల్యేలు ఆందోళనకు దిగారు. మొక్కజొన్న రైతులను ఆదుకోవాలని నినాదాలు చేశారు. మార్కెట్లకు పోటెత్తిన మక్కలను కొనుగోలు చేయకపోవడంతో రైతన్నకు తిప్పలు అంటూ ప్లకార్డులు ప్రదర్శిస్తూ బీఆర్ఎస్ నేతలు నినాదాలు చేశారు. మొక్కజొన్నలతో గన్‌పార్క్‌లో నినాదాలు చేసిన గులాబీ పార్టీ నేతలు.. అక్కడి నుంచి కాలినడకన అసెంబ్లీకి బయలుదేరి వెళ్లారు. ఈ సందర్భంగా గన్‌పార్క్ వద్ద తెలంగాణ అమరవీరుల స్థూపానికి నివాళులర్పించిన అనంతరం మాజీ మంత్రి, బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్ రావు మీడియాతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వంపై మండిపడ్డారు. వరి వేయొద్దని, పంట మార్పిడి చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పదేపదే చెబితే.. ఆ మాటలు నమ్మి రాష్ట్రంలో రైతులు సుమారు 8 లక్షల ఎకరాల్లో మొక్కజొన్న సాగు చేశారని తెలిపారు. తీరా పంట చేతికి వచ్చాక ఆ రైతులను కాంగ్రెస్ ప్రభుత్వం నట్టేట ముంచుతోందని అన్నారు. మొక్కజొన్న మార్కెట్లకు రావడం మొదలై ఇప్పటికే 15 రోజులు అవుతున్నా, రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికీ కొనుగోలు కేంద్రాలను ప్రారంభించకపోవడం దారుణమని మండిపడ్డారు. దీనివల్ల రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. మొక్కజొన్నకు మద్దతు ధర రూ. 2400 ఉంటే.. కొనుగోలు కేంద్రాలు లేక రైతులు బయట మార్కెట్లో దళారులకు రూ. 1600 నుంచి 1700లకే అమ్ముకుంటూ తీవ్రంగా నష్టపోతున్నారని తెలిపారు. పదిహేను రోజులుగా కొనుగోలు కేంద్రాలు తెరవకపోవడం చూస్తుంటే ప్రభుత్వ ఆంతర్యం ఏమిటో అర్థమవుతోందని అన్నారు. పంట అంతా దళారుల పాలైన తర్వాత, ఆ దళారుల దగ్గర ఎక్కువ ధరకు కొని వాళ్లకు మేలు చేయాలని ప్రభుత్వం చూస్తోందా అని ప్రశ్నించారు. ఈ ప్రభుత్వం రైతులకు మేలు చేస్తుందా? దళారులకు మేలు చేస్తుందా? అనేది స్పష్టం చేయాలన్నారు. ఒకవైపు మద్దతు ధర లేక నష్టపోతుంటే, మరోవైపు అకాల వర్షాలకు మార్కెట్ యార్డుల్లో, కల్లాల్లో ఆరబోసిన మొక్కజొన్న తడిచిపోయి రైతులు కన్నీరు పెడుతున్నారని తెలిపారు. గత రెండు రోజులుగా కురిసిన వడగండ్ల వానలకు మొక్కజొన్న, మామిడి సహా ఇతర పంటలకు పెద్ద ఎత్తున నష్టం జరిగిందని పేర్కొన్నారు. బడ్జెట్‌లో పంటల బీమా గురించి గొప్పగా ఊదరగొట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం.. ఆచరణలో మాత్రం అమలు చేయడం లేదని చెప్పారు. ఈ ప్రభుత్వం అటు పంటల బీమా అమలు చేయదు, ఇటు ఇన్ పుట్ సబ్సిడీ ఇవ్వదని మండిపడ్డారు. గత రెండు సంవత్సరాలుగా రాష్ట్ర రైతాంగానికి ఇన్ పుట్ సబ్సిడీ అందడం లేదని తెలిపారు. ప్రభుత్వం కేవలం మాటల్లో చెబుతున్నదే తప్ప, ఇప్పటివరకు నష్టపోయిన రైతులను ఆదుకునేందుకు సబ్సిడీ నిధులను విడుదల చేయడం లేదని అన్నారు. అకాల వర్షాలు, వడగండ్ల వానల వల్ల జరిగిన నష్టంపై రాష్ట్రంలోని అన్ని జిల్లాల నుంచి వెంటనే నివేదికలు తెప్పించుకోవాలని సూచించారు. తక్షణమే ఎన్యూమరేషన్ చేసి నష్టపోయిన రైతులకు ఇన్ పుట్ సబ్సిడీ చెల్లించి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. వెంటనే కొనుగోలు కేంద్రాలు ప్రారంభించి, మద్దతు ధరకు మొక్కజొన్న కొనుగోలు చేయాలన్నారు. మద్దతు ధర లేకపోవడంతో పాటు వర్షాల కారణంగా అన్నదాతలు నష్టపోతున్నారని తెలిపారు. 25 శాతం పంట.. దళారుల చేతికి వెళ్లిందని అన్నారు. పంటల బీమా అమలు చేయడం లేదని విమర్శించారు. వడగండ్ల వానతో రైతులు నష్టపోయారన్నారు. ఇన్‌పుట్ సబ్సిడీ ఇవ్వడం లేదని... వెంటనే ఇవ్వాలన్నారు. రూ.2400 మద్దతు ధర.. రూ.500 బోనస్ వెంటనే ప్రభుత్వం చెల్లించాలని మాజీ మంత్రి హరీశ్ రావు డిమాండ్ చేశారు.మొక్కజొన్న రైతులను కాంగ్రెస్ సర్కార్ ఆదుకోవాలని డిమాండ్ చేస్తూ అసెంబ్లీకి వచ్చిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేలతో మార్షల్స్ దురుసుగా ప్రవర్తించారు. అసెంబ్లీ ఎంట్రన్స్ వద్ద ఎమ్మెల్యేల నుంచి మక్కలు, కందులు లాక్కున్నారు. ఈ క్రమంలో బీఆర్ఎస్ డిప్యూటీ ఎ÷-లోర్ లీడర్ హరీశ్‌రావు చేతికి గాయమైంది. గాయం కావడంతో హరీశ్‌రావు చేతి నుంచి రక్తం కూడా వచ్చింది. మరోవైపు అసెంబ్లీ ఎంట్రన్స్ వద్ద పాడి కౌశిక్ రెడ్డి చేతిలో నుంచి చీఫ్ మార్షల్ కరుణాకర్ మక్కలు లాక్కొని కిందపడబోశారు. మార్షల్స్ తీరుపై బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అసెంబ్లీ ఎంట్రన్స్ వద్ద కూర్చొని నిరసన తెలిపారు. మార్షల్స్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు.

# ఐదేళ్లలో జగన్ ఎందుకు వివేకా కేసు తవ్వలేదు

మొదటిపేజీ తరువాయి



మాజీ మంత్రి వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసుపై ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షురాలు షర్మిల కీలక వ్యాఖ్యలు చేశారు. ఐదేళ్ల పాలనలో జగన్ ఎందుకు ఈ కేసును తేల్చలేక పోయారని అన్నారు. దీనికి ఎందుకు న్యాయం చేయలేదని నిలదీసారు. బుధవారం విశాఖపట్నంలో షర్మిల పర్యటించి, పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా షర్మిల మాట్లాడారు. కడప ఎంపీ అవినాశ్‌రెడ్డి.. వివేకా కుమార్తె సునీత మీద చేసిన వ్యాఖ్యలకు తాను చాలా బాధపడ్డానని అన్నారు. వివేకాకు గుండెపోటు వచ్చిందని సునీతనే చెప్పారని.. అవినాశ్‌రెడ్డి మాట్లాడటం చాలా దారుణమని అన్నారు. అవినాశ్‌రెడ్డికి పలుకుబడి, డబ్బు ఉందని, ఎన్ని తప్పులు చేసిన తప్పించుకోవచ్చని అనుకుంటున్నారా..? అని ప్రశ్నించారు. సోషల్ మీడియాను చేతిలో పెట్టుకుని వ్యక్తిత్వ హననం చేయాలనుకుంటున్నారని ధ్వజమెత్తారు. వివేకానంద గుండెపోటుతో చనిపోయారని సాక్షి మీడియాలోనే మొదటగా ప్రచారం చేశారని షర్మిల ప్రస్తావించారు. స్థానికంగా ఉన్న అవినాశ్‌రెడ్డి, సాక్షి యజమాని భారతిరెడ్డి ఎందుకు గుండెపోటని ప్రచారం చేశారో సమాధానం చెప్పాలని నిలదీశారు. ఈ హత్య ముమ్మాటికీ కడప ఎంపీ టిక్కెట్టు విషయంలోనే జరిగిందని చెప్పుకొచ్చారు. ఈ విషయంపై వివేకానంద స్వయంగా తనతో చర్చించారని తెలిపారు. అవినాశ్‌రెడ్డికి టిక్కెట్టు ఇస్తే, వివేకానంద సపోర్ట్ చేశారని గుర్తుచేశారు. ఎప్పటికైనా వివేకానంద బతికి ఉంటే, తనకు ఇబ్బంది అవుతుందనే కారణంతోనే అవినాశ్‌రెడ్డి ఈ హత్య చేశారని ఆరోపించారు. వివేకా హత్య కేసులో మొదటగా సీబీఐ విచారణ కావాలని జగన్ అన్నారని, ఆ తర్వాత వద్దని కూడా ఆయనే చెప్పారని తెలిపారు. వివేకా కేసును సిట్ అధికారులతో విచారణ చేయిస్తే సరిపోతుందని జగన్ చెప్పారని అన్నారు. ఈ కేసులో సీబీఐ అన్ని ఆధారాలను సేకరించిందని, ప్రధానంగా అవినాశ్‌రెడ్డి పేరును ప్రస్తావించిందని తెలిపారు. జగన్ హయాంలోని ఐదేళ్లలో ఎందుకు ఒక్క ఆధారం కూడా బయటపెట్టలేక పోయారని ప్రశ్నల వర్షం కురిపించారు. సునీతారెడ్డి చంద్రబాబు కోసం పనిచేస్తున్నారని చెబుతూ.. అవినాశ్‌రెడ్డిని కాపాడుకోవాలని జగన్ ప్రయత్నిస్తున్నారని షర్మిల అన్నారు. సునీతకు ప్రాణహాని ఉందని, అయినా ఆమె పోరాటం చేస్తున్నారని చెప్పుకొచ్చారు. తన తండ్రి హత్య వెనుక ఉన్న నిజాన్ని బయటకు తీసుకురావాలని సునీత పోరాటం చేస్తున్నారని అన్నారు. 'జగన్ అన్నకు కూసింతైనా కనికరం లేదా..? ఇలాంటి అన్న ఉంటే శత్రువులు అనవసరం.. అన్నా అనే పదానికే ఆయనో కళంకం. జగన్ మోహన్‌రెడ్డి బాధితులపట్ల కాకుండా నిందితులపట్ల నిలబడ్డారనే విషయం వైఎస్ రాజశేఖర్ రెడ్డికి తెలిస్తే ఎంతగానో బాధపడేవారు. వివేకా హత్య కేసులో న్యాయం కోసమే చంద్రబాబును కలిశారని.. నిరంతరం పోరాటం సాగిస్తున్నారని.. కానీ న్యాయం మాత్రం జరగట్లేదని షర్మిల ఆవేదన

# కేసులో దర్యాప్తులో నాణ్యత ప్రమాణాలను కచ్చితంగా పాటించాలి..

- జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర



కేసుల దర్యాప్తు, విచారణలో స్టేషన్ రైటర్లు నాణ్యత ప్రమాణాలు కచ్చితంగా పాటించాలని ఎస్పీ రాజేష్ చంద్ర ఆదేశించారు. జిల్లా పోలీసు కార్యాలయంలో స్టేషన్ రైటర్లు, సీఐలు, డీఎస్పీ కార్యాలయాల రైటర్లతో బుధవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. స్టేషన్ రైటర్ల పాత్ర అత్యంత కీలకం ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి స్టేషన్ రైటర్ల పాత్ర అత్యంత కీలకం ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.కేసుల దర్యాప్తులో స్టేషన్ రైటర్ల పాత్ర అత్యంత కీలకమని ఎస్పీ తెలిపారు. రైటర్ల పనితీరులో నాణ్యత ఉన్నప్పుడే నేరస్తులకు శిక్షలు పడడంతో పాటు బాధితులకు త్వరితగతిన న్యాయం జరుగుతుందని స్పష్టం చేశారు. కేసుల దర్యాప్తు పటిష్టంగా ఉంటేనే నేరస్తులకు శిక్షలు పడతాయని, తద్వారా సమాజంలో పోలీసు వ్యవస్థపై ప్రజల్లో నమ్మకం పెరుగుతుందని పేర్కొన్నారు. ముఖ్యంగా (సీసీటీఎన్ఎస్) లో కేసులకు సంబంధించిన పూర్తి వివరాలను ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో అప్‌డేట్ చేయాలని సూచించారు. సాక్షుల వాంగ్మూలాలు నమోదు చేసే సమయంలో అత్యంత జాగ్రత్త అవసరమని, తప్పుడు వాంగ్మూలాలు కేసు దిశను ప్రభావితం చేసే అవకాశం ఉందని హెచ్చరించారు. ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి ప్రతి కేసులో సాక్ష్యాధారాలు బలంగా ఉండేలా రైటర్లు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఎస్పీ సూచించారు. ఎఫ్ఐఆర్ నమోదు చేసినప్పటి నుంచి ఛార్జ్‌షీట్ దాఖలు చేసే వరకు ప్రతి అంశాన్ని ఎటువంటి తప్పులు లేకుండా నమోదు చేయాలన్నారు. బాధితులకు సకాలంలో న్యాయం అందించడమే పోలీసు వ్యవస్థపై ప్రజల విశ్వాసాన్ని పెంచే ప్రధాన అంశమని పేర్కొన్నారు. అందుకోసం ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలని చెప్పారు. సమావేశంలో ఎల్లారెడ్డి సిఐ రాజారెడ్డి జిల్లాలోని వివిధ పోలీస్ స్టేషన్ల రైటర్లు పాల్గొన్నారు.

# జిల్లాలో ప్యాడీ కొనుగోలు ప్రక్రియను సజావుగా నిర్వహించాలి..

రబీ 2025-26 ప్యాడీ కొనుగోలు ఏర్పాట్ల పై జిల్లా కొనుగోలు కమిటీ ( డి.పి.సి.) సమావేశం జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అధ్యక్షతన కలెక్టర్ ఛాంబర్ లో బుధవారం నిర్వహించారు. జిల్లాలో ప్యాడీ కొనుగోలు ప్రక్రియను సజావుగా నిర్వహించేందుకు ప్యాడీ ప్రొక్యూర్‌మెంట్ సెంటర్ల ( పి.పి.సి.ఎస్.) తుది నిర్ణయం, రవాణా ఏర్పాట్లు , నిల్వ స్థలాల లభ్యతపై సమీక్షించారు. ప్యాడీ కొనుగోలు కేంద్రాలలో తూకం యంత్రాలు, తార్పాలిన్లు, తేమ మీటర్లు, గన్నీ సంచులు, కార్మికులు రైతులకు తాగునీటి సదుపాయాలు ముందుగానే సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. అలాగే కొనుగోలు చేసిన ధాన్యాన్ని పీపీసీల నుంచి రైస్ మిల్లులు , నిల్వ కేంద్రాలకు వెంటనే తరలించేలా రవాణా ఏర్పాట్లు చేయాలని సూచించారు. అవసరమైతే ప్రైవేట్ గోదాములు, ఖాళీగా ఉన్న ఫంక్షన్ హాల్స్ , ఇతర భవనాలను తాత్కాలిక నిల్వ స్థలాలుగా గుర్తించాలని అధికారులకు ఆదేశించారు. అదేవిధంగా జిల్లాలో ఎల్పీజీ సరఫరా పరిస్థితిపై కూడా సమీక్ష నిర్వహించి ప్రజలకు



ఎలాంటి ఇబ్బందులు లేకుండా తగినంత రీఫిల్లులు అందుబాటులో ఉంచి నిరంతర సరఫరా ఉండేలా చూడాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా మార్చి 11 నుండి 17 వరకు జిల్లాలో గృహ వినియోగ ఎల్పీజీ సిలిండర్లను అక్రమంగా వాణిజ్య అవసరాలకు ఉపయోగిస్తున్న వారిపై నిర్వహించిన తనిఖీల్లో 113 కేసులు నమోదు చేసి, 160 సిలిండర్లు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ), విక్టర్ , జిల్లా సివిల్ సప్లైస్ అధికారి (డి.సి.ఎస్.ఓ.), జిల్లా వ్యవసాయ అధికారి (డి.ఏ.ఓ.), జిల్లా సహకార అధికారి (డి.సి.ఓ.), డీఆర్‌డీఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ , ఇతర అధికారులు పాల్గొన్నారు.
9

# ఉపాధిని సమాధి చేస్తున్న మోడీ సర్కార్

మాహాత్మగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పనిని ఉపాధి కార్మికులకి అందకుండా దొరకకుండా అంబానీకి ఆదానీల కు దగ్గరకు చేరువయ్యే విధంగా ఎన్డీఏ ప్రభుత్వం అనుసరిస్తుందని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఉపాధ్యక్షులు బత్తుల వెంకటేశ్వర్లు ఉపాధి పనిని సందర్శిస్తూ ఆవేదన వ్యక్తం చేశారు కోయగూడెం పంచాయతీ పరిధిలో పనిచేస్తున్న ఉపాధి కార్మికుల ని సందర్శించారు రెండు ఫోటోలు పేరుతో మధ్యాహ్నం రెండింటి దాకా ఉంచుతున్నార ని యాప్ డౌన్లోడ్ కావడం లేదని నెట్టు



అందుకోవటం లేదని అనేకమైన ఇబ్బందులకు గురవుతున్న ఉపాధి కార్మికులు ఎర్రటి ఎండలో ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు పాత పద్ధతిలోని ఉపాధి పని ఉంచాలని విబి జి రామోజీ పేరుతో తెచ్చిన చట్టాన్ని రద్దు చేయాలని అదేవిధంగా 600 రూపాయలు రోజు కూలి ఇవ్వాలని అన్నారు పని దొరక్క చేసిన పనికి డబ్బులు రాక అనేక ఇబ్బందులతో ప్రజలు తల్లడిలుతున్నారు కానీ యుద్ధం పేరుతో గ్యాస్ 62 రూపాలు పెంచారని ఇది సామాన్యుడు కొనుక్కోలేని పరిస్థితి అంతే కాకుండా గ్యాస్ ధర పెరిగిందని హోటల్ మొత్తం మూతపడుతున్నాయని కట్టెలు కూడా దొరకటం లేదని ఈపరిస్థితి మోడీ నిర్వాకంవల్లే జరిగిందని తెలిపారు అమెరికాకు లొంగు పోయి దాసోహం అంటూ భారతీయుల ప్రయోజనాలను వారికి ప్రాణంగా పెట్టారని అన్నారు ఆదివాసీలను అడవుల నుంచి వెళ్ళగొట్టి మొత్తం భూభాగాన్ని దోపిడీకి అనుకూలంగా మార్చుకోవాలని చూస్తున్నారని గిరిజనలు అంబానీలతో అధానిలతో పోరాడాల్సి వస్తుందని వివరించారు అడవుల్లోనే కొండలు నీళ్లు గనులు ఇనుము అల్యూమినియం యురేనియం బొగ్గు వాటన్నిటిని స్వాధీనం చేసుకుంటున్నారని దీనికి గిరిజనులు అడ్డంగా ఉన్నారని మావోయిస్టులు వారికి అండగా ఉన్నారనే కారణంతో ఆపరేషన్ కగార్ పేరుతో వారిని చంపేస్తున్నారని తెలిపారు ఈ కార్యక్రమంలో మడకం రామయ్య బంగారమ్మ తిరుపతమ్మ రమణ రాజేశ్వరి కుంజా లక్ష్మి సావిత్రి తదితరులు పాల్గొన్నారు

# మార్చి 23 భగత్ సింగ్ వర్ధంతి సభలను జయప్రదం చేయండి

- పివైఎల్ పిలుపు
- గోడ పోస్టర్ ఆవిష్కరణ



అశ్వారావుపేట, : భారత స్వాతంత్ర్య సమర చరిత్రలో విప్లవ వీరులుగా వెలుగొందిన షహీద్ భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్‌దేవ్ ల 95వ వర్ధంతిని పురస్కరించుకొని, ప్రగతిశీల యువజన సంఘం పివైఎల్ ఆధ్వర్యంలో అశ్వారావుపేటలో పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం నాయకులు మాట్లాడుతూ మార్చి 23 నుండి 30 వరకు వాడవాడలా వర్ధంతి సభలు నిర్వహించి, విప్లవ వీరుల ఆశయాలను చాటిచెప్పాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా నాయకులు బాడిశ లక్ష్మణరావు, వాసం బుచ్చిరాజు మాట్లాడుతూ, 1931 మార్చి 23న బ్రిటీష్ సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా పోరాడి చిరునవ్వుతో ఉరికొయ్యను ముద్దాడిన భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్‌దేవ్ ల త్యాగాలు వెలకట్టలేనివని కొనియాడారు. కేవలం 23 ఏళ్ల వయసులోనే దేశం కోసం ప్రాణాలర్పించిన భగత్ సింగ్ అడుగుజాడల్లో నేటి యువత నడవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. కేంద్రంలోని మోడీ ప్రభుత్వం కార్పొరేట్ శక్తులకు దేశ సంపదను కట్టబెడుతోందని, విద్యను వ్యాపారం చేస్తోందని ఆరోపించారు. దేశంలో ఏటా 70 లక్షల మంది విద్యార్థులు చదువుకు దూరమవుతున్నారని, నిరుద్యోగ భారతంతో యువత భవిష్యత్తు అంధకారమవుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. 2020 నూతన విద్యా విధానాన్ని రద్దు చేయాలని, విద్య, ఉద్యోగ అవకాశాల కోసం యువత ఏకం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పి వై ఎల్ నాయకులు కుంజ అర్జున్, కారం సీతారాములు, కంగాల వంగారావు, కారం తులసి విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. దేశ వ్యాప్తంగా జరిగే ఈ స్మారక వారోత్సవాల్లో మేధావులు, ప్రజాస్వామికవాదులు మరియు యువత అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు.

# పదవ తరగతి పరీక్ష కేంద్రాన్ని తనిఖీ చేసిన జిల్లా పాలనాధికారి ఆశిష్ సాంగ్వాన్..

కామారెడ్డి జిల్లా భిక్కనూర్ మండలం జంగంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పదవ తరగతి పరీక్ష కేంద్రాన్ని బుధవారం జిల్లా పాలనాధికారి ఆశిష్ సాంగ్వాన్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన పరీక్ష కేంద్రంలో విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలు, ప్రశాంత వాతావరణం, భద్రతా ఏర్పాట్లను సమీక్షించారు. పరీక్షలు పారదర్శకంగా, నిబంధనలకు అనుగుణంగా నిర్వహించాలన్నారు. విద్యార్థులు ఎలాంటి ఒత్తిడికి లోనుకాకుండా ప్రశాంతంగా పరీక్షలు వ్రాసేలా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అదేవిధంగా కేంద్రంలో తాగునీరు, విద్యుత్, వైద్య సదుపాయాలు , పరీక్షలకు హాజరైన విద్యార్థుల హాజరు శాతం, తదితర వాటి పై ఆరా తీశారు. ఈ తనిఖీలో విద్యాశాఖ అధికారి రాజు, సంబంధిత విద్యాశాఖ అధికారులు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.



# అచ్చంపేట వ్యవసాయ మార్కెట్ కు 18 నుంచి 21 వరకు వరుస సెలవులు

- మార్చి 22 నుంచి ప్రయావిక్రయాలు యథాతథంగా ప్రారంభం




నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట పట్టణ కేంద్రంలోని స్థానిక వ్యవసాయ మార్కెట్ కమిటీ కీలక ప్రకటనను విడుదల చేసింది. వరుసగా రానున్న ఉగాది మరియు రంజాన్ పండుగలు అదేవిధంగా ఇతర కారణాల రీత్యా మార్చ్ 18 నుంచి మార్చి 21 వరకు వ్యవసాయ మార్కెట్ కు వరుసగా నాలుగు రోజుల పాటు సెలవులు ప్రకటించినట్లు వ్యవసాయ మార్కెట్ కమిటీ అధికారులు మరియు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తెలిపారు. వరుస సెలవుల కారణంతో ఈ నాలుగు రోజులపాటు వ్యవసాయ మార్కెట్ కార్యకలాపాలు అన్ని నిలిచిపోనున్నాయి. తిరిగి మార్చి 22 సోమవారం నుంచి క్రయవిక్రయాలు యథాతథంగా ప్రారంభమవుతాయని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తెలిపారు. ఈ నాలుగు రోజుల పాటు వ్యవసాయ మార్కెట్ కు రానున్న రైతు సోదరులు, ఖరీదుదారులు, మార్కెట్ హమాలీలు గమనించి సహకరించగలరని వ్యవసాయ మార్కెట్ కమిటీ అధికారులు కోరారు.

# అమ్రాబాద్ టైగర్ రిజర్వులో కొత్త జాతి పక్షిని గుర్తించిన అధికారులు

- రాత్రి వేళల్లో నైట్ జార్ పక్షి వింత శబ్దాలు



నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గం అమ్రాబాద్ టైగర్ రిజర్వ్ ఫారెస్ట్ గా పిలవబడే నల్లమల అడవుల్లో అటవీ శాఖ అధికారులు కొత్త జాతి పక్షిని గుర్తించడం జరిగింది. అమ్రాబాద్ టైగర్ రిజర్వులు రాత్రిపూట చురుకుగా ఉండే నైట్ జార్ అనే పక్షి ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తుంది. చెట్టు బెరడు రంగులో ఉండడం వల్ల ఈ పక్షిని పగటిపూట గుర్తించడం కష్టంగా ఉంటుందని తెలిపారు. దట్టమైన అడవుల్లో రాత్రి వేళల్లో నైట్ జార్ పక్షి చేసేటటువంటి వింత శబ్దాలను విని స్థానికులు వేరే జంతువులుగా భ్రమపడుతూ ఉంటారని అటవీశాఖ అధికారులు తెలిపారు. పురుగులను ఆహారంగా తీసుకునే నైట్ జార్ పక్షి అడవిలో ప్రత్యేకమైనటువంటి లక్షణాలను కలిగి ఉంటుందని అధికారులు వెల్లడించారు. నల్లమల అడవి ప్రాంతంలో ఈ మధ్యకాలంలో వన్య ప్రాణుల కోసం నిఘా ఏర్పాటు చేసిన ప్రత్యేక బృందాలు ఈ పక్షి జాతిని గుర్తించడం జరిగింది.

# మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజుకు కీలక బాధ్యతలు అప్పజెప్పిన బిజెపి

- తమిళనాడు ఎన్నికల ఇన్చార్జిగా నియమించబడ్డ గువ్వల బాలరాజు



నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజుకు బిజెపి ప్రభుత్వం కీలక బాధ్యతలు అప్పజెప్పారు. బిజెపి అధిష్టానం గువ్వల బాలరాజును తమిళనాడు ఎన్నికల ఇన్చార్జిగా నియమించడం జరిగింది. తమిళనాడులోని తూత్తుకుడి (తూతికోరిన్) జిల్లా బాధ్యతలను గువ్వల బాలరాజుకు అప్పచెప్పారు. రాబోయేటటువంటి అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపి పార్టీ విజయం కోసం ఆయన పనిచేయనున్నారు. తనపై నమ్మకంతో కీలక బాధ్యతలు అప్పగించినందుకు బిజెపి పార్టీ అధిష్టానానికి మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు ధన్యవాదాలు తెలిపారు. గువ్వల బాలరాజు పై నమ్మకంతో తమిళనాడు ఎన్నికల ఇన్చార్జిగా కీలక బాధ్యతలు అప్పగించినందుకు తెలంగాణ బిజెపి నాయకులు,కార్యకర్తలు అధిష్టానానికి కృతజ్ఞతలు తెలిపారు. గువ్వల బాలరాజు తమిళనాడు అసెంబ్లీ ఎన్నికలను గెలుపు దిశగా తీసుకెళ్తాడ లేదా అని రాజకీయవర్గాలు చర్చించుకుంటున్నాయి.

# మొక్కజొన్న రైతుల సమస్యలపై బీఆర్ఎస్ ఆందోళన



మొక్కజొన్న రైతులను ఆదుకోవాలని, మద్దతు ధరకు అదనంగా రూ.500 బోనస్ ప్రకటించి కొనుగోలు కేంద్రాలను తక్షణం ప్రారంభించాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు గన్ పార్క్ వద్ద ఆందోళన చేపట్టారు. ఈ ఆందోళనలో సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ పాల్గొని చేతుల్లో మొక్కజొన్న కంకులు పట్టుకుని రైతులకు మద్దతుగా నిరసన తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి, రైతులకు సరైన మద్దతు ధర చెల్లించాలని బీఆర్ఎస్ ఎమ్మెల్యే చింత ప్రభాకర్ గారు డిమాండ్ చేశారు. అనంతరం గన్ పార్క్ నుంచి అసెంబ్లీ వరకు ర్యాలీ నిర్వహించారు. శాసనసభ ప్రాంగణంలోకి మొక్కజొన్న కంకులు తీసుకెళ్లేందుకు అనుమతి లేదని పోలీసులు అడ్డుకోవడంతో అక్కడ ఉద్రిక్తత నెలకొంది. రైతుల సమస్యలను పట్టించుకోకుండా వ్యవహరిస్తున్నారని బీఆర్ఎస్ నేతలు పోలీసులపై ఆగ్రహం వ్యక్తం చేశారు.

# ముంబై ఇండియన్స్ ఆటతీరును మార్చుకోబోతోంది



ఇండియన్ ప్రీమియర్ లీగ్ లో ఛాంపియన్లకే ఛాంపియన్ ముంబై ఇండియన్స్... చెన్నై సూపర్ కింగ్స్ తర్వాత ముంబై ఇండియన్స్ ఛాంపియన్ గా అవతరించింది. ఎన్నో విజయాలు సాధించింది... అడపాదడపా ఓటములతో అనుభవాలను నేర్చుకున్న ముంబై ఇండియన్స్ గత రెండు సీజన్లలో పేలవ ప్రదర్శనతో వెనుకబడింది. లోటుపాట్లను సరిదిద్దుకున్న ముంబై ఇండియన్స్... ఐపీఎల్ 2026 సీజన్ లో సత్తా చాటాలని ఎదురు చూస్తోంది. ప్రత్యర్థి జట్లపై విరుచుకుపడి భారీ స్కోర్లను సాధించాలనే లక్ష్యంతో జట్టును పటిష్టం చేసింది. అన్ని విభాగాల్లోనూ ప్రతిభావంతులతో టీమ్ ను తీర్చిదిద్దింది. ముంబై ఇండియన్స్ కెప్టన్ గా సుధీర్ఘ కాలం ప్రాతినిధ్యం వహించిన రోహిత్ శర్మ... హార్థిక్ పాండ్యాకు బాధ్యతలు అప్పగించారు. విజయాలకు మారుపేరుగా ఉన్న ముంబై ఇండియన్స్... ఇపుడు పరాజయాల పరంపరను కొనసాగిస్తోంది. 2026 సీజన్ ను



ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ముంబై ఇండియన్స్... భారీ స్కోర్లను సాధించే దిశగా వ్యూహరచన చేస్తోంది. వేదిక ఏదైనా... ప్రత్యర్థి జట్టుతో పోటీపడి ఘన విజయాలను సొంతం చేసుకోడానికి సిద్ధమైంది. క్రీజులో నిలబడితే చాలు... హార్డ్ హిట్లతో స్కోరు బోర్డు అమాంతంగా పరుగులు పెట్టే విధంగా ముంబై ఇండియన్స్ ఆట సాగబోతోంది. టీ20 వరల్డ్ కప్ విన్నింగ్ కెప్టన్, డాషింగ్ బ్యాట్స్ మెన్ సూర్యకుమార్ యాదవ్ ముంబై ఇండియన్స్ తరపున ఆడుతున్నాడు. టీమిండియాకు కెప్టెన్ గా ఉన్న సూర్యకుమార్ యాదవ్, ముంబై ఇండియన్స్ లో సాధారణ ఆటగాడిగా కొనసాగుతారా? హార్థిక్ పాండ్యా నుంచి బాధ్యతలను సూర్యకుమార్ కు బదలాయిస్తారా? అనే ప్రశ్నలు చర్చనీయాంశంగా మారాయి. ముంబై ఇండియన్స్ తరపు రోహిత్ శర్మతోపాటు ఓపెనింగ్ బ్యాట్స్ మెన్ గా జతకట్టేది ఎవరు? క్రికెట్ అభిమానుల్లో ప్రశ్నలు తలెత్తున్నాయి. దక్షిణాఫ్రికా క్రికెటర్, కెప్టన్ గా ప్రాతినిథ్యం వహించిన క్వింటన్ డీకాక్, విల్ జాక్స్ ఇద్దరిలో ఒకరు ఓపెనింగ్ బ్యాట్స్ మెన్ గా దిగే అవకాశాలున్నాయి. తాజా సీజన్ లో ముంబై ఇండియన్స్ బ్యాటింగ్ బలం కీ రోల్ పోషించబోతోంది. ఓపెనర్లు పరుగుల వరద పారించే విధానాన్ని టాప్ ఆర్డర్ బ్యాట్స్ మెన్ అనుసరించే విధంగా ఆటగాళ్లను బరిలోకి దింపుతున్నారు. ముంబై ఇండియన్స్ లో రోహిత్ శర్మ, క్వింటన్ డీకాక్, సూర్యకుమార్ యాదవ్, రూథర్ ఫర్డ్, రియాన్ కికెల్టన్, తిలక్ వర్మ బ్యాటును ఝుళిపిస్తే... ఇక పరుగులే పరుగులు. దీన్ని బట్టి ముంబై ఇండియన్స్ భారీ స్కోర్లను సాధించబోతోందని స్పష్టంగా తెలుస్తోంది. గత రెండు సీజన్లలో వెనుకబడిన ముంబై ఇండియన్స్ ఈ సీజన్లో ఉనికి చాటుకోవడంతోపాటు ఆరోసారి ట్రోఫీని చేజిక్కుంచుకోవాలనే ప్రయత్నంలో ఉంది. ఈ ఆకాంక్షను బ్యాట్స్ మెన్లు బాధ్యతగా తీసుకుని పరుగులు నమోదు చేయాలనే సంకల్పంతో ఉన్నారు. టాప్ ఆర్డర్స్ తోడు ఆల్ రౌండర్లు హార్థిక్ పాండ్యా, నమన్ ధీర్, మిచెల్ శాంట్నర్, విల్ జాక్స్ బ్యాటుతో విధ్వంసం సృష్టించాలని సన్నాహాలు చేస్తున్నారు. ఐపీఎల్ లో ప్రత్యర్థి జట్లను తక్కువగా అంచనా వేయకుండా... బౌలింగ్ దళంతో బోల్తా కొట్టించాలని చూస్తున్నారు. స్పెషలిస్ట్ వరల్డ్ క్లాస్ బౌలర్ ట్రెంట్ బౌల్ట్, మిస్టరీ స్పిన్నర్ అల్లా ఘజాన్ఫర్, స్పిన్ బౌలర్ మాయాంక్ మార్కండే, టీమిండియా యార్కర్ స్పెషలిస్ట్ , పేస్ బౌలర్ బుమ్రా, మాయాజాల బంతులతో బోల్తా కొట్టించే దీపక్ ఛాహర్, రఘుశర్మ బంతులతో ప్రత్యర్థి జట్లను ఆటకట్టించేందుకు వ్యూహాత్మకంగా వ్యవహరిస్తున్నారు. బౌలింగ్ దళంలో జస్ప్రీత్ బుమ్రా, ట్రెంట్ బోల్ట్ ప్రధాన ఫాస్ట్ బౌలర్లుగా ఉంటారు. మూడో పేసర్ స్థానానికి దీపక్ చాహర్ మరియు శార్దూల్ ఠాకూర్ మధ్య పోటీ ఉంది. చాహర్ ఫిట్‌గా ఉంటే స్వింగ్ బౌలింగ్ కారణంగా అతనికి ఎక్కువ అవకాశాలు ఉండొచ్చు. స్పిన్ విభాగంలో మిచెల్ సాంట్నర్ ప్రధాన ఎంపిక కాగా, మయాంక్ మార్కండే, అల్లా గజన్ఫర్ వంటి బౌలర్లు ఇంపాక్ట్ ప్లేయర్లుగా పరిగణిస్తారు. ఐపీఎల్ 2026 ప్రారంభానికి ముందే ముంబై ఇండియన్స్ జట్టు బలమైన స్క్వాడ్‌తో చర్చనీయాంశమైంది. కెప్టెన్ హార్దిక్ పాండ్యాకు ప్లేయింగ్ ఎలెవన్ ఎంపిక పెద్ద సవాలుగా మారింది. జట్టులో స్టార్ ఆటగాళ్లు ఎక్కువగా ఉండటంతో కొంత మంది ప్రముఖ క్రికెటర్లు ఈ సీజన్‌లో ఎక్కువగా బెంచ్‌పైనే కనిపించే అవకాశం ఉందని విశ్లేషకులు భావిస్తున్నారు.

## సన్‌రైజర్స్ కొత్త కెప్టెన్‌గా ఇషాన్

2026 ఐపీఎల్ ప్రారంభానికి ముందు సన్‌రైజర్స్ హైదరాబాద్ ఫ్రాంచైజీ కీలక ప్రకటన చేసింది. గాయం కారణంగా తమ రెగ్యులర్ కెప్టెన్ ప్యాట్ కమిన్స్ లీగ్‌లో ప్రారంభ మ్యాచ్‌లకు దూరం కానున్నాడు. దీంతో జట్టుకు కొత్త కెప్టెన్‌ను అనౌన్స్ చేసింది. యంగ్ టాలెంటెడ్ బ్యాటర్ ఇషాన్ కిషన్ తమ కొత్త కెప్టెన్‌గా ప్రకటించింది. ఇక మరో డాషింగ్ బ్యాటర్ అభిషేక్ శర్మను వైస్‌కెప్టెన్‌గా ప్రమోట్ చేసింది. కమిన్స్ గైర్హాజరీలో ఈ ఇద్దరూ జట్టును నడిపించనున్నారు. అయితే కమిన్స్ గాయం నుంచి పూర్తిగా కోలుకొని వచ్చిన తర్వాత మళ్లీ అతడికే కెప్టెన్సీ బాధ్యతలు అప్పగిస్తారు. ఈ మేరకు స్పష్టతనిస్తూ సన్‌రైజర్స్ సోషల్ మీడియాలో పోస్టు షేర్ చేసిది. కాగా, ఈ కొత్త ఎడిషన్ సన్‌రైజర్స్ మ్యాచ్‌తోనే ప్రారంభం కానుంది. మార్చి 28న సన్‌రైజర్స్- ఆర్సీబీ బెంగళూరు చిన్నస్వామి వేదికగా తలపడనున్నాయి. అయితే కొన్ని నెలలుగా కమిన్స్ వెన్ను నొప్పితో ఆటకు దూరమయ్యాడు. గతేడాది యాషెస్ సిరీస్ మధ్యలోనే వైదొలిగాడు. ఈ సిరీస్‌లో ఒకే ఒక్క టెస్టు మ్యాచ్ ఆడాడు. ఆ తర్వాత టీ20 వరల్డ్‌కప్ టోర్నమెంట్‌కు సైతం కమిన్స్ దూరంగా ఉన్నాడు. అయితే ఐపీఎల్ ప్రారంభం నాటికి కోలుకుంటాడని ముందుగా భావించారు. కానీ, కమిన్స్ ఫుల్ ఫిట్‌గా వచ్చేందుక ఇంకాస్త సమయం పట్టే అవకాశం ఉంది. దీంతో సన్‌రైజర్స్ ఈ ప్రకటన చేసింది. అయితే కమిన్స్ నాయకత్వంలో సన్‌రైజర్స్ బలమైన జట్టుగా తయారైంది. దూకుడుగా ఆడుతూ ప్రత్యర్థులకు వణుకు పుట్టించింది. జట్టులోని ఆటగాళ్లంతా అగ్రెసివ్ అప్రోచ్‌తో తొలి బంతి నుంచే బౌండరీలు బాదడం అలవాటుగా మార్చుకున్నారు. ఫలితంగా ఐపీఎల్ చరిత్రలో అత్యధిక స్కోర్లు బాదిన జాబితాలో తొలి నాలుగు స్థానాలు సన్‌రైజర్స్ పేరిటే నిలిపారు. 2024లో ఆర్సీబీపై 20ఓవర్లలో సన్‌రైజర్స్ 287-3 పరుగుల భారీ స్కోర్ చేసింది. ఐపీఎల్‌లో ఓ జట్టు చేసిన అత్యధిక స్కోర్ ఇదే. ఆ తర్వాత 286-6 (2025లో), 278-3 (2025లో), 277-3 (2024లో) వరుస స్థానాలు సన్‌రైజర్స్‌వే కావడం విశేషం. ఇక కమిన్స్ రాక ఆలస్యం కానుండడంతో ఓపెనర్లు ఇషాన్- అభిషేక్‌కు ప్రమోషన్ దక్కినట్లైంది. అయితే ప్రస్తుతం ఇషాన్ వయసు 27ఏళ్లు. దీంతో ఈ నిర్ణయం తాత్కాలికంగానే కాకుండా దీర్ఘకాల ప్రయోజనాలు దృష్టిలో పెట్టుకొని చేసి ఉండవచ్చు. ప్రస్తుతం కమిన్స్ వయసు 32ఏళ్లు. అంటే ఇంకో రెండు లేదా మూడేళ్లు అతడు జట్టులో ఆడే అవకాశం ఉంది. అందుకే కమిన్స్ వారసుడిగా ఇషాన్‌కు ఎంపిక చేసినట్లు అనిపిస్తుంది. దీంతో ముమ్మందు ఇషాన్‌కే పూర్తిగా జట్టు బాధ్యతలు ఇవ్వడం ఖాయంగా కనిపిస్తుంది.వాస్తవానికి జట్టును నడిపించడం ఇషాన్‌కు కొత్తేం కాదు. అతడు గతేడాది దేశవాళీ టోర్నీ సయ్యద్ ముస్తాక్ అలీలో ఝార్ఖండ్ జట్టుకు నాయకత్వం వహించాడు. ఆ టోర్నీలో తన బ్యాటింగ్‌తోపాటుగా కెప్టెన్సీ స్కిల్స్‌తో ఆకట్టుకున్నాడు. ఏకంగా జట్టును ఛాంపియన్‌గా నిలిపాడు. ఇప్పుడు అదే అనుభవంతో ఐపీఎల్‌లోనూ సన్‌రైజర్స్‌ను ముందుకు నడిపించేందుకు సిద్ధమవుతున్నాడు. సన్‌రైజర్స్ జట్టు 2026 : అభిషేక్ శర్మ, అనికేత్ వర్మ, బ్రైడన్ కార్సే, ఎషాన్ మలింగ, హర్ష్ దూబే, హర్షల్ పటేల్, హెన్రిచ్ క్లాసెన్, ఇషాన్ కిషన్, జయదేవ్ ఉనద్కత్, కమిందు మెండిస్, నితీష్ కుమార్ రెడ్డి, పాట్ కమిన్స్, స్మరణ్ రవిచంద్రన్, ట్రావిస్ హెడ్, సల్మన్ అగ్రో, లియామ్ లివింగ్‌స్టోన్ , జాక్ ఎడ్వర్డ్స్, అమిత్ కుమార్, క్రెయిన్స్ ఫులేట్రా, షకిబ్ హుస్సేన్, ఓంకార్ తర్మలే, ప్రఫుల్ హింగే, శివమ్ మావి

## సన్‌రైజర్స్ మార్చి 22న ఈవెంట్ కోసం ఫ్రీ టిక్కెట్లు

ఐపీఎల్ 2026 సీజన్ ఉత్సాహంలో ఉన్న సన్‌రైజర్స్ హైదరాబాద్ ఫ్రాంచైజీ ఆరెంజ్ ఆర్మీ అభిమానులకు ఒక అద్భుతమైన అవకాశం కల్పిస్తోంది. సన్‌రైజర్స్ తారలను అత్యంత దగ్గరగా కలుసుకునేందుకు 'మీట్ ద రైజర్స్' పేరుతో ఒక ప్రత్యేకమైన ఈవెంట్‌ను నిర్వాహకులు ప్లాన్ చేశారు. ఈ భారీ కార్యక్రమం మార్చి 22న హైదరాబాద్ నగరంలో అట్టహాసంగా జరగనుంది. ఈ విషయాన్ని టీమ్ మేనేజ్మెంట్ అధికారిక సోషల్ మీడియా పేజీ ద్వారా వెల్లడించారు. ఎప్పుడూ టీవీల్లో లేదా స్టేడియం స్టాండ్స్‌లో చూసే తమ అభిమాన ఆటగాళ్లతో ముఖాముఖి మాట్లాడేందుకు ఈ మీట్ అండ్ గ్రీట్ ఈవెంట్ ఒక అరుదైన వేదికగా నిలవనుంది. ఈ కార్యక్రమానికి ఉచిత ప్రవేశం కల్పిస్తున్నప్పటికీ, కేవలం 1000 మంది అదృష్టవంతులైన అభిమానులకు మాత్రమే ఇందులో పాల్గొనే అద్భుత అవకాశం దక్కుతుంది. ముందుగా రిజిస్టర్ చేసుకున్న మొదటి వెయ్యి మందికి ఈ ఉచిత పాస్‌లు లభిస్తాయి. ఆరెంజ్ ఆర్మీ ఫ్యాన్స్ అంతా ఈ అద్భుత క్షణాల కోసం ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. సన్‌రైజర్స్ అధికారిక సోషల్ మీడియా ఖాతాల్లో రేపు ఉదయం పోస్ట్ చేసే ప్రత్యేక లింక్‌పై క్లిక్ చేసి, యాప్‌లో సూచించిన విధంగా రిజిస్ట్రేషన్ ప్రక్రియను వేగంగా పూర్తి చేయాలి. ఇక్కడ గమనించాల్సిన అతి ముఖ్యమైన విషయం ఏమిటంటే.. ఒక్కో వ్యక్తికి కేవలం ఒక టికెట్ మాత్రమే కేటాయిస్తారు. పరిమిత సంఖ్యలో పాస్‌లు అందుబాటులో ఉన్నందున, బుకింగ్ ఓపెన్ అయిన వెంటనే త్వరపడి టికెట్‌ను దక్కించుకోవాలి. మార్చి 22న జరగనున్న ఈ కార్యక్రమం అభిమానులు, ఆటగాళ్ల మధ్య బంధాన్ని మరింత దృఢం చేయనుంది. సన్‌రైజర్స్ ఆటగాళ్లతో సరదాగా ముచ్చటించడం, వారితో సెల్ఫీలు దిగడం, పంచుకున్న మధురమైన జ్ఞాపకాలను పదిలపరుచుకునేందుకు ఫ్యాన్స్‌కు ఇదొక అద్భుత వేదిక. రాబోయే ఐపీఎల్ సీజన్ కోసం ఆరెంజ్ ఆర్మీకి మరింత జోష్ నింపేలా ఫ్రాంచైజీ ఈ ఈవెంట్‌ను భారీ స్థాయిలో ప్లాన్ చేస్తోంది. భద్రతా కారణాల దృష్ట్యా ఈవెంట్ జరగబోయే కచ్చితమైన వేదిక వివరాలను నిర్వాహకులు బహిర్గతం చేయలేదు. టికెట్ కన్ఫర్మ్ అయిన అభిమానులకు మాత్రమే వేదిక వివరాలను నేరుగా తెలియజేస్తారు. ఇంకెందుకు ఆలస్యం.. వెంటనే డిస్ట్రిక్ట్ యాప్ డౌన్‌లోడ్ చేసుకుని రేపు ఉదయం 11:30 గంటలకు మీ అదృష్టాన్ని పరీక్షించుకోండి.



## వైభవ్ గేమ్ ప్లాన్ రివీల్ చేసిన శాంసన్



2026 ఐపీఎల్ ప్రారంభానికి రోజులు దగ్గరపడుతున్నాయి. ఇదే నెల 28న కొత్త సీజన్ గ్రాండ్?గా షురూ కానుంది. ఈ క్రమంలో మరోసారి అందరి చూపు యువ సంచ?లనం వైభవ్ సూర్యవంశీపైనే నెలకొంది. గతేడాది ఐపీఎల్?లో అరంగేట్రం చేసి విధ్వంసం సృష్టించిన ఈ చిచ్చరపిడుగుపై ఈసారి భారీగా అంచనాలు నెలకొన్నాయి. ఈ క్రమంలో వైభవ్ గురించి శాంసన్ ఓ ఆసక్తికర విషయం బయట పెట్టాడు. మార్చి 15న బీసీసీఐ దిల్లీ వేదికగా నమన్ అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమం నిర్వహించింది. ఈ ఈవెంట్?లో ఇటీవల వరల్డ్?కప్ సాధించిన మహిళల, పురుషుల జట్లను సన్మానించారు. వైభవ్ సూర్యవంశీ కూడా ఈ కార్యక్రమానికి వచ్చాడు. అతడు తన సీనియర్లు హార్దిక్ పాండ్య, అభిషేక్ శర్మ, సంజు శాంసన్?తో కలిసి క్వశ్చన్ సెషన్?లో పాల్గొన్నాడు. అందులో వైభవ్?కు హోస్ట్ ఆసక్తికర ప్రశ్నలు అడిగాడు. ఐపీఎల్?లో తాను ఎదుర్కొన్న తొలి బంతి ఎక్కడికి వెళ్లింది అని అడగ్గా, 'లఖ్?నవూ సూపర్ జెయింట్స్?పై డెబ్యూ మ్యాచ్ ఆడాను. ఆ మ్యాచ్?లో నేను ఎదుర్కొన్న తొలి బంతినే కవర్స్ మీదుగా సిక్స్? కొట్టాను' అని వైభవ్ రిప్లై ఇచ్చాడు. 'అయితే మీ కోచ్ ఇక్కడే ఉన్నాడు (రాహుల్ ద్రవిడ్?ను ఉద్దేశిస్తూ). ఆయన టెస్టుల్లో ఓపిగ్గా ఆడుతూ రెండు రోజులు కూడా బ్యాటింగ్ చేయగలడు. అలాంటిది నువ్వు తొలి బంతినే సిక్స్? కొడతానని చెప్పినప్పుడు ఆయన రియాక్షన్ ఏంటి?' అని అడిగాడు. దీనికి వైభవ్ సమాధానం చెబుతుండగా, అక్కడే ఉన్న శాంసన్ మధ్యలో కల్పించుకొని వివరంగా చెప్పాడు. "లఖ్?నవూతో మ్యాచ్? ముందు రోజు ద్రవిడ్ సర్ నన్ను, వైభవ్?ను రూమ్?కు పిలిచాడు. 'వైభవ్ చాలా చిన్నపిల్లవాడు. ఎలా ఆడాలి? ఎలా ముందుకెళ్లాలో మనం అతడికి చెప్పాలి' అని సర్ అన్నాడు. వెంటనే 'వైభవ్ నీ గేమ్? ప్లాన్ ఏంటి?' అని రాహుల్ సర్ అతడిని అడిగాడు. దీనికి అతడు 'ప్లాన్ అంటూ ఏమీ లేదు సర్, అవకాశం వస్తే తొలి బంతినే గాల్లోకి లేపేయడమే' అని చెప్పాడు. అతడు వీడియో గేమ్ ఆడుతున్నాడా? ఏంటి అని నేను అప్పుడే అనుకున్నా" అని శాంసన్ నవ్వుతూ వైభవ్ అరంగేట్రం కంటే ముందు జరిగిన సంభాషణను షేర్ చేసుకున్నారు. ఆ సంభాషణలో చెప్పినట్లే వైభవ్ ఆ మ్యాచ్?లో తాను ఎదుర్కొన్న తొలి బంతినే సిక్స్?గా మలిచాడు. కాగా, గతేడాది లఖ్?నవూతో జరిగిన మ్యాచ్?తో వైభవ్ ఐపీఎల్?లో అరంగేట్రం చేశాడు. ఈ మ్యాచ్?లో ఓపెనర్?గా బ్యాటింగ్?కు దిగిన వైభవ్ తాను ఎదుర్కొన్న తొలి బంతినే సిక్స్?గా మలిచి ఔరా అనిపించాడు. శార్దూల్ ఠాకూర్ వేసిన ఆ ఓవర్? నాలుగో బంతిని వైభవ్ కవర్స్ దిశగా స్టాండ్స్?కు పంపించాడు. అలా ఐపీఎల్? కెరీర్?ను సిక్స్?తో ఆరంభించిన అతికొద్దిమంది క్రికెటర్లలో ఒకడిగా నిలిచాడు. ఆ తర్వాత గుజరాత్?తో మ్యాచ్?లో 35 బంతుల్లోనే సెంచరీ సాధించి సరికొత్త రికార్డ్ కొట్టాడు. ఇక ఇదే ఈవెంట్?లో పలు ఇంట్రెస్టింగ్ కామెంట్స్ చేశాడు. ఈసారి రాజస్థాన్ రాయల్స్ జట్టును ఐపీఎల్?లో ఛాంపియన్‌గా నిలపడమే తన ఏకైక లక్ష్యమని వైభవ్ పేర్కొన్నాడు. "నేను వ్యక్తిగతంగా రాణించగలిగితే, దాని ప్రయోజనం మొత్తం జట్టుకు దక్కుతుంది. ఋూ వంటి భారీ టోర్నమెంట్‌లో ట్రోఫీని గెలవడం ప్రతి ఆటగాడి కల. ఆ దృఢ సంకల్పంతోనే నేను కూడా బరిలోకి దిగుతాను" అని అన్నాడు. అలాగే ఐపీఎల్?లో తాను ఏ రికార్డును బ్రేక్ చేయాలని అనుకుంటున్నావని అడగ్గా, లెజెండరీ క్రికెటర్ క్రిస్ గేల్ నెలకొల్పిన 175 పరుగుల రికార్డును తాను బద్దలు కొట్టాలని అనుకుంటున్నట్లు చెప్పాడు.2013 సీజన్‌లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు తరపున ఆడిన క్రిస్ గేల్, చిన్నస్వామి స్టేడియంలో పూణె వారియర్స్ ఇండియా జట్టుపై కేవలం 66 బంతుల్లోనే అజేయంగా 175 పరుగులు సాధించాడు. ౨20 క్రికెట్ చరిత్రలో ఇదే అత్యధిక వ్యక్తిగత స్కోరు.

Eekalam News, printed and published by Devender Nukala, eekalam publications, printed at sunday printing press, h.no.361, bhagyalaxmi colony, medchal malkaj-giri, telangana 500054. Editor : Devender Nukala. eekalamnews@gmail.com, RNI(PRGI) No.TGTEL/25/A3149